సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి..
www.suryaaepaper.com
EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శుక్రవారం
13-03-2026
పేజీలు: 02

# మేడ్ ఇన్ కొరియా రివ్యూ



ఒక సాధారణ మధ్యతరగతికి చెందిన భారతీయ అమ్మాయి (ప్రియాంకా మోహన్) అనుకోకుండా ఓ పని మీద సౌత్ కొరియా వెళ్లాల్సి వస్తుంది. భాష తెలియని ఆ కొత్త దేశంలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏంటి? ఆ క్రమంలో లోకల్ కొరియన్ అబ్బాయి (పార్క్ హే-జిన్) తో ఆమెకు ఎలా పరిచయం ఏర్పడింది? ఇద్దరి మధ్య పరిచయం ఎటు వైపుగా వెళ్ళింది? దానికి ముగింపు ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. సినిమాలో మేజర్ హైలైట్ ప్రియాంకా మోహన్ అనే చెప్పాలి. తన సహజమైన నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇండియన్ కల్చర్‌కు, కొరియన్ లైఫ్‌స్టైల్‌కు మధ్య ఉన్న తేడాలను దర్శకుడు చాలా ఫన్నీగా తెరపైకి తీసుకొచ్చారు. హీరో పార్క్ హే-జిన్ స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది. ముఖ్యంగా వీరిద్దరి మధ్య వచ్చే రొమాంటిక్ సీన్స్, ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ఇందులో చాలా బాగా వర్కౌట్ అయ్యాయి.

మొదటి సగంలో వచ్చే కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను బాగా నవ్విస్తాయి. కే-డ్రామా ఫ్యాన్స్ కోరుకునే స్వచ్ఛమైన ప్రేమ, ఫాంటసీ అంశాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. సినిమా కథలో ఆశించిన స్థాయిలో ట్విస్టులు కనిపించవు. చాలా వరకు సీన్స్ మనం ముందే ఊహించేలా సాగుతాయి. సెకండాఫ్‌లో ఎమోషనల్ కనెక్ట్ ఇంకాస్త బలంగా రాసుకుంటే బాగుండేది. అక్కడక్కడా కథనం నెమ్మదించడం వల్ల కాస్త బోర్ కొడుతుంది. కల్చరల్ గ్యాప్‌ను ఫన్నీగా చూపించే క్రమంలో కొన్ని చోట్ల దర్శకుడు లాజిక్స్ మిస్ అయ్యినట్టు అనిపిస్తుంది. నెట్‌ఫ్లిక్స్ వారి నిర్మాణ విలువలు కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. క్వాలిటీ కంటెంట్ నే తీసుకొస్తారు, ఇది కూడా అలానే ఉంది. సౌత్ కొరియా వీధులను, అక్కడి ప్రకృతి అందాలను కెమెరామెన్ చాలా కలర్‌ఫుల్‌గా చూపించారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ ఫీల్ గుడ్ కథకు ప్రాణం పోసింది. పాటలు వినసొంపుగా ఉన్నాయి. ఎడిటింగ్ ఇంకాస్త షార్ప్‌గా ఉండాల్సింది, సెకండాఫ్‌లో కొన్ని ట్రిమ్ చేస్తే బాగుండేది. ఇక మొత్తంగా చెప్పాలంటే.. 'మేడ్ ఇన్ కొరియా' (Made in Korea) ఒక స్వీట్ అండ్ సింపుల్ రొమాంటిక్ డ్రామా. ప్రియాంకా మోహన్ నటన, ఇండో-కొరియన్ కల్చరల్ ఎలిమెంట్స్, లీడ్ పెయిర్ కెమిస్ట్రీ సినిమాకు ప్లస్ అయ్యాయి. కథ రొటీన్‌గా ఉన్నప్పటికీ.. కే-డ్రామాస్, ఫీల్ గుడ్ లవ్ స్టోరీస్ ఇష్టపడేవారికి ఈ వీకెండ్‌లో నెట్‌ఫ్లిక్స్‌లో చూసేందుకు ఇదొక చక్కటి ట్రీట్ అందిస్తుంది.



## ఐపీఎల్‌లో కొత్త రూల్

ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ ప్రకటనతో ప్రాక్టీస్ సెషన్‌ల జోరు పెంచిన ఫ్రాంచైజీలకు బీసీసీఐ పెద్ద షాకిచ్చింది. మెగా టోర్నీ చరిత్రలో నెట్స్ ప్రాక్టీస్‌కు సంబంధించి కీలక మార్పులు చేసింది. ప్రాక్టీస్ సెషన్ విషయమై.. కొన్ని నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను గురువారం బీసీసీఐ వెల్లడించింది. ఇంతకుముందులా ఇరుజట్ల ఆటగాళ్లు ఒకే పిచ్ మీద సాధన చేయడం కుదరదని బీసీసీఐ తేల్చి చెప్పింది. 19వ సీజన్ నుంచే ఈ షరతు వర్తిస్తుందని ఫ్రాంచైజీలకు స్పష్టంగా చెప్పింది. ఐపీఎల్ 19వ సీజన్‌కు కౌంట్‌డైన్ మొదలవ్వడంతో.. ఆటగాళ్లంతా నెట్స్ ప్రాక్టీస్‌కు సిద్ధమవుతున్నారు. తొలి దశలో 20 మ్యాచ్‌ల షెడ్యూల్ ప్రకటనతో.. విజయంతో టోర్నీని ఆరంభించాలని ఫ్రాంచైజీలు పట్టుదలతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతూ షరుతులు వర్తిస్తాయని బీసీసీఐ కీలక హెచ్చరిక చేసింది. ఇంతకుముందులా ఒకే పిచ్ మీద రెండు జట్ల ఆటగాళ్లు సాధన చేయడం కుదరని కొత్త నియమాన్ని తీసుకొచ్చింది భారత బోర్డు.ం



## టూరిస్ట్ బస్సు బోల్తా.. నలుగురి మృతి

నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్తుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం అందించారు.

## ఇన్‌స్టాలో అసభ్య కాంటెంట్‌పై రాజ్యసభలో ఆందోళన వ్యక్తం చేసిన హర్భజన్ సింగ్



సోషల్ మీడియా ద్వారా చిన్నపిల్లలపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు మాజీ క్రికెటర్, ఎంపీ హర్భజన్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యసభలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. సోషల్ మీడియాల్లోని అసభ్యకర, పోర్న్ కాంటెంట్‌కు పిల్లలు బలి అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిజిటల్ ఫ్లాట్‌ఫామ్‌లను బాధ్యతాయుతంగా వాడాలని, యువతను కాపాడుకునేందుకు కఠినమైన ఆంక్షలను విధించాలని హర్భజన్ తెలిపారు.


## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ



ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొజ్తబా ఖమేనీ, తన తొలి సందేశంలోనే తీవ్ర స్వరంతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచుతామని, తమ అమరవీరుల మరణానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన గురువారం ప్రతినబూనారు. తండ్రి అలీ ఖమేనీ హత్య తర్వాత దేశాధినేతగా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా, దేశ ప్రజలకు తన తొలి సందేశాన్ని పంపారు.ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక మహిళా ప్రజెంటర్, మొజ్తబా రాసిన లిఖితపూర్వక సందేశాన్ని చదివి వినిపించారు. అమరవీరుల రక్తాన్ని వృథా పోనివ్వం. దానికి ప్రతీకారం తీర్చుకోకుండా ఇరాన్ నాయకత్వం వెనకడుగు వేయదు. హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచే సాధనాన్ని కాపాడుకోవాలి. అవసరమైతే ఇతర రంగాల్లోనూ పోరాటానికి దిగుతాం అని ఆ సందేశంలో హెచ్చరించారు.అదే సమయంలో, పొరుగు దేశాలతో స్నేహపూర్వక సంబంధాలనే ఇరాన్ కోరుకుంటుందని స్పష్టం చేశారు. తమపై దాడులకు కేంద్రంగా ఉన్న స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటామని తెలిపారు. అయితే, ఇస్లామిక్ రిపబ్లిక్ మూడో సుప్రీం లీడర్‌గా భావిస్తున్న మొజ్తబా ఎక్కడున్నారు, ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే వివరాలు మాత్రం ఈ సందేశంలో వెల్లడి కాలేదు.ఇటీవల ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో మరణించిన సుప్రీం లీడర్ అలీ ఖమేనీ రెండో కుమారుడే ఈ మొజ్తబా ఖమేనీ. 1969లో జన్మించిన ఆయన, పాశ్చాత్య దేశాల పట్ల మొదటి నుంచి కఠిన వైఖరితో ఉన్నారు. అధికారికంగా ఏ పదవిలోనూ లేనప్పటికీ, సీనియర్ మత పెద్దలు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఉన్న సన్నిహిత సంబంధాల ద్వారా తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నారు. ఈయన తన తండ్రికి అనధికారిక ప్రతినిధిగా వ్యవహరించినందుకు 2019 నుంచే అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా టెహ్రాన్‌తో పాటు ఇతర నగరాలపై ఆకస్మిక వైమానిక దాడులు చేశాయి. ఈ దాడుల్లో అలీ ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ సైనికాధికారులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై పలు దఫాలుగా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఈ నేపథ్యంలో, మొజ్తబా తన తండ్రి కంటే అమెరికా, ఇజ్రాయెల్ పట్ల మరింత కఠిన వైఖరిని అవలంబించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## ఆకట్టుకుంటున్న సముద్రఖని 'కార్మేని సెల్వం' టీజర్!




నేటి ఆధునిక కాలంలో డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా, రామ్ చక్రి దర్శకత్వంలో రూపొందిన ఈ ద్విభాషా చిత్రం (తెలుగు, తమిళం) ఏప్రిల్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సముద్రఖని కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్ర పోషించగా, లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రముఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, యువరాజ్ దక్షన్ ఛాయాగ్రహణం, MAAS (Music as a Service), Musicloud Studio & Technology సంగీతం అందించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

## హాట్ ఫొటోలతో శ్రీలీల

టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల తాజాగా సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో కుర్రకారులో రచ్చరేపింది. స్లీవ్ లెస్ గ్రీన్ అవుట్ ఫిట్ ఫోటో షూట్ స్టిల్స్ తో అభిమానులకు అందాల విందు చేసింది. గ్లామర్ డాల్ శ్రీలీల ఇలా అందాల ఆరబోతతో ఒక్కసారిగా అందరిని అటెన్షన్ కు గురి చేసింది. మాస్ మహారాజ్ రవితేజ హీరోగా సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు దర్శకత్వంలో వస్తున్న చిత్రం మాస్ జాతర శ్రీలీల నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలవుతుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్ మొదలుపెట్టారు. ఇంతలోనే శ్రీలీల తన హాట్ ఫోటోస్ తో మాస్ ఫ్యాన్స్ ను షేక్ చేశారు. మాస్ జాతర మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.



## ఇరాన్ వార్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..! భారీ మూల్యం తప్పదని హెచ్చరిక

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసేలా ఉన్నాయి. నిన్న మొన్నటి వరకు ఇరాన్‌తో యుద్ధం అతి త్వరలోనే ముగుస్తుందని, తాను ఎప్పుడు ముగించాలనుకుంటే అప్పుడు యుద్ధానికి తెరపడుతుందని చెప్పిన ట్రంప్ నేడు ఆదేశంపై మరోసారి ఫైర్ అయ్యారు. ఇరాన్ యుద్ధం చివరి అంకానికి చేరుకుందని, ఆ దేశం భారీ మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో జరిగన 'ఉమెన్ హిస్టరీ మంత్' కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో ఏది చేయాలో అదే చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రపంచంలోనే అమెరికా సైనిక శక్తి గొప్పదన్నారు. ప్రపంచంలో మరెవరికి ఇలాంటి సైనిక శక్తి లేదన్నారు. ఎన్నో ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. కాగా, ఇరాన్‌తో యుద్ధం అతి త్వరలోనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం పునరుద్ఘాటించారు. తాను ఎప్పుడు ముగించాలనుకుంటే అప్పుడు యుద్ధానికి తెరపడుతుందని ఆక్సియోస్‌కు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. ఇక ఇరాన్‌లో లక్ష్యంగా చేసుకోవడానికి ఏమీ మిగల్లేదని ఆయన పేర్కొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే రాములు కన్నుమూత

తెలంగాణ రాజకీయాల్లో మరో కమ్యూనిస్టు దిగ్గజం కన్నుమూశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు (91) కన్నుమూయడం తీవ్ర విషాదాన్ని నింపింది. 1989, 1994 ఎన్నికల్లో సీపీఎం తరపున వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళమెత్తిన నిబద్ధత కలిగిన నేతగా గుర్తింపు పొందారు. సామాన్య కుటుంబంలో జన్మించిన రాములు రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగా పనిచేసినప్పటికీ తన జీవితాంతం ఒక సామాన్యుడిగానే గడపడం విశేషం. పదవులు అడ్డం పెట్టుకుని ఆస్తులు కూడబెట్టే నేటి కాలంలో, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవకే అంకితమైన ఆయన ప్రస్థానం భావితరాలకు ఒక గొప్ప పాఠం. తన నియోజకవర్గ అభివృద్ధి కోసం, ముఖ్యంగా అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆయన మృతి పట్ల అటు రాజకీయ వర్గాలు, ఇటు ఇబ్రహీంపట్నం ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శవంతమైన విలువలతో కూడిన ఒక నిఖార్సైన ప్రజా నాయకుడిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన కుమారుడు కొండిగారి త్రిలోక్ కుమార్ ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిలర్‌గా కొనసాగుతూ తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు.

# మ్యాన్ హోల్ అంటే.. చెత్త బుట్ట కాదు..!



జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం-21 పరిధిలో గత రెండు నెలలుగా మాధాపూర్ సర్కిల్, చందర్ నాయక్ తండా.. పరిసర ప్రాంతాలలో సీవరేజ్ ఓవర్ ఫ్లో ను అధికారులు అరికట్టారు. వివరాలలోకి వెళ్తే.. చందర్ నాయక్ తండా.. పరిసర ప్రాంతాలలో ప్రధాన సీవరేజ్ పైపులో ఏర్పడిన తీవ్ర చోకేజి కారణంగా మురుగు నీరు వెనక్కి రావడం (బ్యాక్ ఫ్లో).. రోడ్లపైకి మురుగు ప్రవహించడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. దీనిపై సోషల్ మీడియా, జలమండలి మెట్రో కస్టమర్ కేర్ కు, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి అనేక ఫిర్యాదులు అందాయి.ఈ సమస్యను పరిష్కరించేందుకు మాధాపూర్ సర్కిల్ బృందం గత మూడు రోజులుగా నిరంతరం శ్రమించి, హై ప్రెషర్ జెట్టింగ్ మెషిన్, టెలిస్కోపిక్ హైడ్రాలిక్ గ్రాబర్ యంత్రాలతో సహాయంతో ప్రధాన సీవరేజ్ పైపులో ఏర్పడిన సిల్ట్ ను బయటికి తీసి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. ఇలా నగరంలో చాల ప్రాంతాల్లో తరుచూ సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులు నమోదు కావడంతో అధికారులు డీ- సిల్టింగ్ పను చేపడుతున్నారు.. అయితే మ్యాన్ హోళ్లలో నుంచి బ్లాంకెట్లు.. బెడ్ షీట్లు, బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు ఇతర ఘన పదార్థాలను వెలికితీస్తున్నారు. ఆ కారణంగా ఆ ప్రాంతంలో సీవరేజ్ ఓవర్ ఫ్లో అవుతున్నట్టు గుర్తించి.. వాస్తవానికి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇక్కడ డీ-సిల్టింగ్ పనులు నిర్వహించి సిల్ట్ అంతా తొలగించినా, కానీ మళ్లీ అందులో వ్యర్థాలు వేయడం వల్ల అది పేరుకుపోయి మళ్లీ ఓవర్ ఫ్లో కావడం సర్వసాధారణం అయింది. ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల సమస్య మళ్లీ ఉత్పన్నమయింది. జనాల్లో అవగాహన, వారి నుంచి సరైన సహకారం లేకుంటే ఇలాంటి స్పెషల్ డ్రైవ్ లు ఎన్ని చేపట్టినా సమస్యలు వస్తూనే ఉంటాయి. జలమండలి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో సీవరేజ్ పైపు లైన్లు, మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మ్యాన్ హోళ్ల నుంచి భారీగా వ్యర్థాలను (సిల్ట్) బయటికి తీశారు. ఎన్నో రోజుల నుంచి ఈ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో ఇవి మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా మారి మ్యాన్ హోళ్లు పొంగిపోతున్నాయి.ప్రజలు మ్యాన్ హోళ్లలో బ్లాంకెట్లు, బెడ్‌షీట్లు, ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు, వాటర్ బాటిళ్లు, ఘన పదార్థాలు లాంటి వ్యర్థాలు వేస్తున్నారు. ఒకానొక దశలో అయితే మ్యాన్ హోళ్ల నుంచి దిండ్లు, పరుపులు తీసిన ఘటనలూ ఉన్నాయి. ఇవన్నీ వేయడం వల్ల అందులో ప్రవహించే మురుగు నీరుకు ఆటంకం ఏర్పడుతుంది. అది సాఫీగా లేకపోవడంతో మ్యాన్ హోల్ మూతల నుంచి బయటికి వచ్చి ఓవర్ ఫ్లో అవుతుంది. ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల ఓవర్ ఫ్లో సమస్యలు వస్తున్నాయి. అదే పౌరుల నుంచి సరైన భాగస్వామ్యం ఉంటే, ఓవర్ ఫ్లో సమస్యలు తగ్గుతాయి.ఇదే కాకుండా.. హోటళ్లు, కార్యాలయాలు, బేకరీలు, ఫుడ్ కోర్టులు, వాణిజ్య భవనాల యజమానులు, బహుళ అంతస్తు భవన సముదాయాల నిర్వాహకులు.. తమ సీవరేజ్ పైపు లైన్ ను నేరుగా జలమండలి సీవరేజ్ నెట్ వర్క్ కు అనుసంధానం చేయడంతో వాటి నుంచి వచ్చే ఆహార, వ్యర్థ పదార్థాలు మ్యాన్ హోళ్లలో చేరుతున్నాయి. సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఫలితంగా సీవరేజ్ పైపు లైన్లపై ఒత్తిడి పెరిగి అవి ఓవర్ ఫ్లో అవుతున్నాయి. పైన పేర్కొన్న వారంతా తమ ప్రాంతాల్లో సిల్ట్ ఛాంబర్లు ఏర్పాటు చేసుకుంటే.. ఘన వ్యర్థాలు అందులోనే ఆగి మ్యాన్ హోళ్లలోకి మురుగు నీరు మాత్రమే ప్రవహిస్తుంది.



# హాట్ బ్యూటీ దిశా

తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా..?ఇండస్ట్రీలో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది ఆమె.. అందంలో అప్సరస.. కానీ తెలుగులో చేసిన సినిమాలు మాత్రం రెండు సినిమాలే ఒకటి డిజాస్టర్, మరో సినిమా భారీ హిట్. ఆమె ఎవరో కాదు దిశా పటాని. ఈ హాట్ బ్యూటీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు.

## ఎల్పీజీ సిలిండర్ల కొరతపై కేంద్రానికి కేటీఆర్ లేఖ



దేశంలో వాణిజ్య, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడిందని, ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ఒక లేఖ రాశారు. ఎల్పీజీ సరఫరాలో అంతరాయం కారణంగా హోటళ్లు, తినుబండారాలు, పీజీ హాస్టళ్లు, చిన్న ఆహార వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని కేటీఆర్ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సరఫరాను వెంటనే పునరుద్ధరించకపోతే, వేలాది సంస్థలు మూతపడే ప్రమాదం ఉందని, వాటిపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేటీఆర్ కేంద్రానికి కొన్ని కీలక సూచనలు చేశారు. చిన్న వ్యాపారులకు ప్రాధాన్యతనిచ్చేలా ఎల్పీజీ కేటాయింపుల విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. జిల్లాల వారీగా సిలిండర్ల లభ్యతపై పారదర్శక సమాచారం కోసం రియల్-టైమ్ పబ్లిక్ డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సంక్షోభ సమయంలో చిన్న వ్యాపారులపై అదనపు భారం పడకుండా వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించి, అధిక ధరలకు విక్రయించే బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఇడ్లీ తిందామని హోటల్‌కు వెళితే.. బిల్లులో 'గ్యాస్ ఛార్జ్'




దేశంలో కమర్షియల్ LPG కొరత ప్రభావం హోటల్ బిల్లులపై పడుతోంది. చెన్నైలోని ఓ రెస్టారెంట్‌లో ఇడ్లీ, వడ ధరలతో పాటు బిల్లులో ప్రత్యేకంగా 'గ్యాస్ ఛార్జ్' పేరుతో రూ.10 వసూలు చేయడం వైరల్ అయింది. బెంగళూరులో కూడా ఓ హోటల్ గ్యాస్ కొరత సాకుతో రూ.30 అదనంగా తీసుకున్న ఘటన బయటపడింది. కస్టమర్లు బిల్లులను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇకపై హోటళ్‌కు వెళ్తే GSTతో పాటు గ్యాస్ బిల్లు భారం మోయక తప్పదని నెటిజన్‌లు కామెంట్ చేస్తున్నారు. క్రికెట్ ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అన్ని ఫ్రాంచైజీలు తమ వ్యూహాలను, ప్రణాళికలను ముమ్మరం చేస్తున్నాయి. ఇందులో భాగంగా కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను ఖరారు చేసుకునే పనిలో పడ్డాయి. గత సీజన్ ప్రదర్శన ఆధారంగా కెప్టెన్ల మార్పు ఉంటుందని క్రీడా వర్గాలు భావించాయి. ముఖ్యంగా కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ల మార్పు తథ్యమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ సీజన్‌లోనూ గతంలో ఉన్న కెప్టెన్లతోనే ముందుకు వెళ్లాలని ఆ రెండు ఫ్రాంచైజీలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఢిల్లీకి అక్షర్ పటేల్, కేకేఆర్ అజింక్య రహానేను ఈ సీజన్‌లో కూడా కెప్టెన్లుగా కొనసాగిస్తుందని క్రీడా వర్గాలు వె

## ప్రతిరోజు 50 లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నాం: కేంద్రం




వంట గ్యాస్ కొరతపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. హర్మూజ్ జలసంధిలోని 28 భారత నౌకలు సేఫ్‌గా ఉన్నట్లు వెల్లడించింది. గ్యాస్ సంక్షోభాన్ని నివారించడంలో రాష్ట్రాలే కీలకమని చెప్పింది. బ్లాక్ మార్కెట్‌ను రాష్ట్రాలే నిరోధించాలని సూచించింది. ప్రతిరోజు 50 లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నామని స్పష్టం చేసింది.వంటగ్యాస్ సిలిండర్ బుకింగ్ గడువును పెంచుతూ కేంద్రం మరోసారి నిర్ణయం తీసుకుంది. రెండు సిలిండర్ల బుకింగ్ మధ్య గ్యాప్ ప్రస్తుతం 25 రోజులు ఉండగా దాన్ని 45 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇక పట్టణాలు, నగరాల్లో 25 రోజుల నిబంధననే కొనసాగనుంది. కాగా పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడిన విషయం తెలిసిందే.



## ప్రభుత్వం మాస్టర్ ప్లాన్.. వంటగదిలోకి మళ్లీ కిరోసిన్!


చందానగర్‌లో భారీ అగ్నిప్రమాదం.జాతీయ రహదారి పక్కనే ఉన్న అను ఫర్నిచర్ షాప్‌లో అగ్నిప్రమాదం.భారీగా ఎగసిపడుతున్న మంటలు.మంటల్లో కాలి బూడిదైన ఐదు అంతస్థుల బిల్డింగ్గా. ఫర్నిచర్ మొత్తం దగ్ధం.పక్కనే నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్‌లలోకి కూడా వ్యాపించిన మంటలు. నాలుగు ఫైర్ ఇంజన్‌లతో మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక అధికారులు.దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు, టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ లేదా ఇతర కారణాలు ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా ఘటన స్థలంలో దర్యాప్తు చేస్తున్నారు.



## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

నగరంలోని చందానగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని ఐదు అంతస్తుల్లో నిల్వ చేయబడిన ఫర్నిచర్ మొత్తం తగలబడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. 7 ఫైర్ ఇంజన్లు, 11 వాటర్ ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు, టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ లేదా ఇతర కారణాలు ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా ఘటన స్థలంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ ప్రమాదం కారణంగా చందానగర్ ప్రాంతంలో కొంత వరకూ సేవలకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓటీటీలోకి వచ్చేసిన 'కపుల్ ఫ్రెండ్లీ'



లీసెంట్ గా మన తెలుగు ఆడియెన్స్ ని అలరించేందుకు వచ్చిన బ్యూటిఫుల్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్ గా నటించిన ఎమోషనల్ రోమ్ కామ్ చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ' కూడా ఒకటి. యువ దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్ తెరకెక్కించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ సొంతం చేసుకోగా ఇవాళ్టి నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ చిత్రాన్ని కేవలం తెలుగు, తమిళ్ లోనే అనౌన్స్ చేశారు కానీ ఇప్పుడు కన్నడలో కూడా అందుబాటులోకి వచ్చింది. మరో ఇంట్రెస్టింగ్ అంశం ఏంటంటే తెలుగు, తమిళ్ దేనికది సెపరేట్ గా స్ట్రీమింగ్ కి వచ్చాయి. ఇది ఆడియెన్స్ కి మంచి విషయం అని చెప్పవచ్చు. ఇక ఈ సినిమాకి ఆదిత్య రవీంద్రన్ నిర్మాణం వహించగా యూవీ కాన్సెప్ట్స్ వారు నిర్మాణం వహించారు.